జాబ్ మేళాలో 27 మంది ఎంపిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

బొమ్మూరులోని న్యాక్ సెంటర్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 27 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గంటా సుధాకర్, జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్‌చంద్రప్రసాద్, న్యాక్ ఎడి జి.రాజు మాట్లాడారు. జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ మేళాను నిర్వహించామని తెలిపారు. ఈ జాబ్ మేళాలో నాలుగు కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. 81 మంది హాజరుకాగా 27 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎస్‌డిఒ పెరుమాళ్, స్కిల్ కాలేజీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీరామచంద్రమూర్తి, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ రాజాకాళేబ్, జిల్లా నియామక అధికారి డి.పావనిప్రియ పాల్గొన్నారు.

ధరల దడ

- కార్తీక మాసానికి ముందే కలవరింత
- భగ్గుమంటున్న టమోటా, ఉల్లి ధరలు
- చిక్కుడు, బీర ఇతర రకాలు అదేబాట
- ఆందోళనలో కొనుగోలుదారులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కార్తీక మాసానికి ముందే కొనుగోలుదారుల్లో కలవరింత మొదలైంది. ఉల్లిధర కొనుగోలుదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. టమాటా వైపు సామాన్యుడు తొంగి చూడలేని పరిస్థితి నెలకొంది. బీరకాయ ధరకూడా బారున సాగింది. వంకాయల ధరలు వణుకు పుట్టిస్తున్నాయి. ఇలా ప్రతి రకం కూరగాయల ధరలు సామాన్యునికి అందనంత దూరానికి ఎగబాకుతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో చేసేది లేక కొనుగోలుదారులు తక్కువ మొత్తంలో కూరగాయలను తీసుకెళ్తున్నారు. దసరా, నవరాత్రులు నేప్యంలో తాజాగా ధరల పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. రూ. 200 వెచ్చించినా కేజీ చొప్పున నాలుగు రకాల కూరగాయలు కూడా రాకపోవడంతో సామన్యులు లబోదిబోమంటున్నారు.



జిల్లా వ్యాప్తంగా 30వేల ఎకరాల్లో కూరగాయల సాగు

జిల్లాలో వరితో పాటు కూరగాయల సాగుపై అధిక శాతంగా రైతుల ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 17,500 ఎకరాల నుంచి 30వేల ఎకరాల వరకూ సీజన్ ఆధారంగా కూరగాయల సాగు జరుగుతుంది వర్షాలకు, పంట దెబ్బతినడంతో ఇప్పుడు టమోటాకు డిమాండ్ పెరిగింది. అక్కడక్కడ.. పంటను సాగు చేసిన రైతులకు కలిసొచ్చింది. హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో టమోటాకు రూ.50 లభిస్తోంది. చిల్లర వర్తకులు కిలో రూ.80 నుంచి రూ.100 చొప్పున విక్రయిస్తున్నారు.

నెల రోజుల వ్యవధిలో పెరిగిన ధరలు

కూరగాయల ధరలు నెలరోజుల ముందున్నవాటికన్నా రెండింతలు పెరిగాయి. గత నెలలో చిక్కుడు కిలో రూ.60 ఉండగా ప్రస్తుతం దీని ధర రెట్టింపైంది. కేజీ చిక్కుడు రూ.120కు పెరిగింది. ఉల్లి కేజీ రూ.80కి చేరింది. గోరు చిక్కుడు ధర కిలో రూ.25 నుంచి రూ.60కి, వంకాయ కిలో రూ.30 నుంచి రూ.70కి, కాకరకాయ కిలో రూ.35 నుంచి రూ.70, బెండకాయ కిలో రూ.30 నుంచి రూ.40, బీరకాయ కిలో రూ.40 నుంచి రూ.70కి, బీన్స్ కిలో రూ.40నుంచి రూ.60, క్యాప్సికం రూ.40 నుంచి రూ.100, క్యాబేజీ రూ.20 నుంచి రూ.40, పుదీనా రూ.30 నుంచి రూ.80, కొత్తిమీర రూ.20 నుంచి రూ.50, మునక్కాడ ఒక్కటీ రూ.5నుంచి రూ.15, క్యారెట్ రూ.30 నుంచి రూ.50లకు పెరిగింది. బంగాళదుంపలు కిలో రూ. 40 నుంచి రూ. 60 చేరాయి. పెరిగిన ధరలు కొనుగోలుదారులకు చమటలు పట్టిస్తున్నాయి.

కూరగాయల ధరలను నియంత్రించాలి

కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటిలో నెలకు రూ.2,500 పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది. నెల రోజుల క్రితం వరకు కూరగాయల కోసం వారానికి కేవలం రూ.400 వరకు ఖర్చు చేస్తుండే వాళ్లం. ప్రస్తుతం మాంసంతో పాటు కూరగాయలు పోటీ పడుతున్నాయి. అధికార యంత్రాంగం చొరవ చూపించాలి. ధరలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

- బి. రాజేంద్ర, కంబాల చెరువు, రాజమహేంద్రవరం

ఉపాధిని కోల్పోతున్నాం...

కుటుంబ పోషణ కోసం ఇంటి వద్దనే కర్రీ పాయింట్ నిర్వహిస్తున్నాము. గడిచిన నెల రోజుల్లో ధరలు విపరీతంగా పెరిగాయి. గతంలో రూ.15 చొప్పున కర్రీ ప్యాకెట్ ఇచ్చేవాళ్లం. ప్రస్తుతం దీనిపై మరో రూ.10 పెంచక తప్పడం లేదు. అలా పెంచినా గిట్టుబాటు కావట్లేదు. రైతు బజార్లో నాణ్యత లేని కూరగాయలు లభిస్తున్నాయి. హోల్‌సేల్ వ్యాపారులు పెద్ద ఎత్తున కొనుగోలు చేసి తిరిగి మార్కెట్లలో విక్రయిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ పెరగాలి. అలాగే నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి.

-వి.రాము, కర్రీ పాయింట్ నిర్వాహకులు, రాజమహేంద్రవరం

పల్లె పండుగలో భాగస్వాములు అవ్వాలి

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలో ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే పల్లె పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఆనం కళాకేంద్రంలో వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఎ2047, 2024-25 టు 2028-29 జిల్లా విజన్ ప్లాన్‌పై అభివృద్ధి రంగాల్లోని వివిధ అంశాలపై ప్రముఖులు అందించే సలహాలు సూచనలపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి, ఎంఎల్‌ఎలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, వివిధ రంగాల్లోని నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వస్థాయిలో వికసిత్ భారత్, రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర-ఎ2047 పేరులో నవంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా విజన్ పత్రం రూపకల్పన చేస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో పరిగణనలోనికి తీసుకున్న అంశాలను జిల్లా స్థాయిలో సమీక్షించి రాష్ట్ర స్థాయికి పంపుతామన్నారు. పారదర్శకంగా ఆర్థికాభివృద్ధి, సామాజికాభివృద్ధి, వాతావరణ సుస్థిరతలపై దష్టి సారించి దార్శనిక పత్రం రూపకల్పన చేయాలన్నారు. సిఎం చంద్రబాబు విజనరీ ఉన్న నాయకుడన్నారు. ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 21వరకూ పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామన్నారు. గత గ్రామసభల్లో గుర్తించిన పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపడతామన్నారు.

కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఎ2047 విధి విధానాల మేరకు ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. తలసరి ఆదాయం, జిడిపి వృద్ధిరేటు, ఇన్‌వాల్వ్‌మెంట్ క్వాలిటీ, ఇందుకు సంబంధించి లాజిస్టిక్స్ పెరగాలన్నారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు చేపట్టిన అంశాలు, భవిష్యత్తులో చేపట్టనున్న అంశాలపై నివేదికలు ఇవ్వాలన్నారు. అగ్రికల్చర్ విభాగంలో హై క్వాలిటీ ప్రోడెక్ట్ ఎలా సాధించాలనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో హార్టికల్చర్ ఉత్పత్తులకూ మార్కెటింగ్ సౌకర్యం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

కల్పించే దిశగా చర్యలు చేపట్టడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఉత్పత్తులను భద్రపరుచుకునేందుకు కోల్డ్ స్టోరేజ్, లాజిస్టిక్, మార్కెటింగ్ సౌకర్యాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సాహాలు అందించాలన్నారు.

ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. సహజ, మానవ వనరులను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రపంచంలోనే అగ్రగామిగా భారతదేశం నిలవాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ విద్య, వైద్యం వ్యాపార రంగాలు అభివద్ధి చెందాలన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధితో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కాలుష్య రహితానికి కారణమైన ప్లాస్టిక్ వినియోగం నియంత్రించే దిశగా ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ అప్పలకొండ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, వివిధ శాఖల అధికారులు, వివిధ రంగాల్లోని నిపుణులు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చర్యలు : మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి- నల్లజర్ల

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. నల్లజర్లలోని శ్రీవెంకటసత్య రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహించి 50 టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా దాడులు నిర్వహించామన్నారు. వర్షాలు, అధికారుల బదిలీల కారణంగా దాడులకు తాత్కాలికంగా విరామం వచ్చిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రేషన్ బియ్యం అక్రమంగా తరలించే వారిని వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు. ఐదేళ్లుగా పేదల బియ్యాన్ని బొక్కి పేదల కడుపులు కొట్టారని, ఇకపై వారి ఆటలు సాగబోవన్నారు. అనంతరం అనంతపల్లిలో మిల్లులో తనిఖీలకు వెళ్లారు. ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

నల్లజర్లలోని శ్రీవెంకటసత్య రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్

వారి కలయిక అ'పూర్వం'

ఉండ్రాజవరం : వారంతా పూర్వ విద్యార్థులు. 33 ఏళ్ల తరువాత ఒక్కచోట కలుసుకున్నారు. చిన్ననాటి రోజులు గుర్తుకు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఈ అపూర్వ కలయికకు వెలగదుర్రు ప్రాథమిక పాఠశాల వేదికైంది. వెలగదుర్రు ప్రాథమిక పాఠశాల 1991-92 7వ తరగతి బ్యాచ్‌కు చెందిన 70 మంది విద్యార్థులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వెలగదుర్రు సర్పంచ్ సాగి పద్మావతి మాట్లాడారు. మూడు నెలలకు పైగా శ్రమించి ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసిన చేకూరి నాగసూరపరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద, మాజీ సర్పంచ్ ముదునూరి రవీంద్రరాజు, వీరవల్లి రామకృష్ణ, కె.రాజేష్, పొత్తూరి సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - గోపాలపురం, పెరవలి

జిల్లాలో పలుచోట్ల బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వెంకటాయపాలెం, చెరుకుమిల్లి గ్రామాల్లో వ్యవసాయం అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఒ బి.రాజారావు, పలు శాఖ అధికారులు మాట్లాడారు. యంత్ర పరికరాలు, ఎరువులు, ధాన్యం కొనుగోళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విఎ ఝాన్సీరాణి ఎంపిటిసి సభ్యులు బచ్చు రమేష్, రైతులు పాల్గొన్నారు.

పెరవలి మండలం కానూరు, ముక్కామల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎరువులు, సస్యరక్షణపై అవగాహనా కల్పించారు. ధ్రాన్యం కొనుగోలుపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ మేరీకిరణ్, ఎఇఒ మాసరమ్మ పాల్గొన్నారు

ఆర్యాపురం అర్బన్ బ్యాంకును అగ్రగామిగా నిలుపుతాం

ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

నగరంలోని ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును రాష్ట్రంలోనే అగ్రగామి బ్యాంకుగా తీర్చిదిద్దుతామని బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిపాజిట్లను వెయ్యి కోట్లకు పెంచాలని, రుణాలను రూ.700 కోట్లకు చేర్చాలని లక్ష్యంగా తీసుకున్నామన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన 75 రోజుల్లో ఎన్నో మార్పులు తెచ్చామన్నారు. 2013 డిసెంబర్ నుంచి 2019 జూన్ వరకు పనిచేసినప్పుడు చేపట్టిన కార్యక్రమాలు, గడిచిన 75రోజుల్లో చేసిన కార్యక్రమాలను వివరించారు. సెప్టెంబరు 29న నిర్వహించిన సాధారణ మహజన సభకు 30వేల మంది హాజరవ్వడం రికార్డు అన్నారు. గడిచిన ఐదేళ్లలో నామినేట్ బాడీతో బ్యాంకుని భ్రష్టు పట్టించారని విమర్శించారు. తమ పాలకవర్గం అన్నింటిని సరిదిద్దే చర్యలు చేపట్టిందన్నారు. రు.35కోట్లు రుణాలు మంజూరు చేశామన్నారు. జులై 23నాటికి 22. 45శాతం గల గ్రాస్ ఎన్‌పిఎను 11. 91 శాతానికి, నెట్ ఎన్‌పిఎ 2.84శాతం నుంచి 0.61 శాతానికి తగ్గించామని తెలిపారు. ఏడాది నెట్ ఎన్‌పిఎ 6శాతం లోపు ఉంటే రిజర్వుబ్యాంకు విధించిన శాప్ నుంచి బయటకు తీసుకు రావొచ్చన్నారు. ఆ దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. సర్ఫాసి చట్టం వల్ల ఎన్‌పిఎ ఖాతాలు 2745 నుంచి 1,119కి తగ్గాయన్నారు. ఎన్‌పిఎ తగ్గించి, శాప్ నుంచి బయటకు తీసుకు రావడం ద్వారా సభ్యులకు 15శాతం డివిడెంట్ పునరుద్ధరించాలన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. డిపాజిట్లలో అప్పుల(సి.డి. రేషియో) శాతం 59.41 నుంచి 63.29శాతానికి పెరిగిందన్నారు. సెప్టెంబరు 30 అర్ధ సంవత్సరం నాటికి డిపాజిట్లు రు.683.13కోట్లు, రుణాలు రు.427.38కోట్లు, బ్యాంకు వ్యాపారం రు.1107.51కోట్లు, ఇన్విస్టిమెంట్లు రు.334.78కోట్లుగా ఉందని తెలిపారు. స్థూల లాభం రూ.8.25కోట్లు, నికర లాభం రూ.3.48 కోట్లుగా ఉందన్నారు. తమ హయాంలో ఏడు కొత్త బ్రాంచీలు పెట్టి, బ్రాంచిల సంఖ్యను 16కి పెంచామన్నారు. బ్యాంకు వైస్ చైర్మన్ పోలాకి పరమేష్ మాట్లాడుతూ గతంలో షాడో చైర్మన్‌గా వ్యవహరించిన ఒక వ్యక్తి కారణంగా బ్యాంకు నాశనమైందన్నారు. గత నామినేటెడ్ బాడీ కొన్న గిఫ్టుల్లోనూ అవినీతి చోటుచేసుకుందని తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు పిల్లి శ్యామ్, యాళ్ల కుమారస్వామి, బుడ్డిగ రవి, పడాల శ్రీనివాస్, సింగంపల్లి రామకష్ణ, నీలపాల సత్యనారాయణ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ చల్లా శంకరరావు

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

ప్రజాశక్తి - పెరవలి

మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతిపెద్ద నేరంగా ఉందని, దీన్ని అరికట్టడం అందరి బాధ్యత అని సిడిపిఒ ఎం.శ్రీలక్ష్మి, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ శివకుమార్ అన్నారు. బుధవారం పెరవలిలోని ఐసిడిఎస్ కార్యాలయంలో మనుషుల అక్రమ రవాణాపై అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి రోజూ ఎంతో మంది బాలికలు, యువతులు, మహిళలు అక్రమ రవాణాకు గురవతున్నారన్నారు. ఉద్యోగం, సినిమా అవకాశాల వంటివి చెప్పి మోసం చేసి విదేశాలకు తరలిస్తున్నారని తెలిపారు. ప్రతి మహిళకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ 28 ఏళ్లుగా పనిచేస్తుందన్నారు. పద్మశ్రీ డాక్టర్ సునీతకృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిశు సంక్షేమ, పోలీస్, విద్యా, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 28,200 మంది బాధితులను సంస్థ రక్షించిందన్నారు. సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణా ను అరికట్టడం లో అందరు భాగస్వామ్యం కావాలని వారు కోరారు. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమతంగా ఉంటారన్నారు. నేటి కాలంలో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కి గురవుతున్నారన్నారు. అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. అవసరం అయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. లఘు చిత్రాల ద్వారా అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.బాలసరస్వతి, ఎం.భాగ్యలక్ష్మి, ప్రజ్వల, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్లు శివ, సుప్రియ, అనిల్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నిరాదరణకు గురవుతున్న వృద్ధులు

అక్కున చేర్చుకుంటున్న 'స్వర్ణాంధ్ర'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఒకప్పుడు వారంతా దర్జాగా జీవితాన్ని గడిపిన వారే... వయసులో ఉన్నప్పుడు కష్టపడి కుటుంబాన్ని పోషించిన వారు. నేడు ఆదరణ లేక కుటుంబ సభ్యుల నిర్లక్ష్యానికి గురై ఒంటరితనంతో కుమిలిపోతున్నారు. ఉండటానికి ఇల్లు లేక తినడానికి తిండిలేక అవసాన దశలో అష్టకష్టాలు పడుతున్నారు. అలాంటి వారిని ఆదరించి అక్కున చేర్చుకుంటోంది స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం. వారం రోజుల్లోనే ఏడుగురు వృద్ధులకు ఆశ్రయాన్ని కల్పించింది.

విశాఖపట్నం మధురవాడకు చెందిన కె.వరలక్ష్మి(63) భర్త మరణించడంతో ఒంటరిగా మిగిలిపోయింది. కుమార్తెకు పెళ్లి చేసి అత్తారింటికి పంపించింది. దీని కోసం తన వద్ద ఉన్న ఆస్తినంతా ఖర్చుపెట్టింది. ఈ నేపథ్యంలోనే తీవ్ర అనారోగ్యానికి గుఐంది. నడవలేని పరిస్థితి వచ్చి కూతురు సహాయం కోరితే... నిరాదరణ ఎదురైంది. ఈ ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైంది. తెలిసిన వారి ద్వారా స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమానికి చేరింది. గొల్లప్రోలుకు చెందిన గుత్తుల శ్రీనివాస్(60) విధివశాత్తూ కంటి చూపును కోల్పోయాడు. ఆదాయం లేదని కుటుంబ సభ్యులు బయటకు గెంటేశారు. నిర్లక్ష్యానికి గురై రాజమండ్రికి చేరడంతో స్థానికుల సిఫార్సుతో స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నాడు. సిలికాని నాగార్జున(70) అవివాహితుడు. నాలుగు దశాబ్దాల పాటు ఒక ఇంటిలో పని చేశాడు. వద్ధాప్యంలో అతనికి ఎవరూ లేకపోవడంతో ఒక ఆటో డ్రైవర్ సహాయంతో ఆశ్రమంలో చేరాడు. తుమ్మడి నాగరత్నం(78) తాడేపల్లిగూడెం పక్కన జగన్నాధపురానికి చెందిన వృద్ధురాలు. భర్త మరణించడంతో ఒంటిరైంది. కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నాడు. అతనికీ స్వర్ణాంధ్ర ఆశ్రయంగా నిలిచింది. రాజమండ్రి తుమ్మలావక చెందిన జక్కా నాగేంద్ర అవిహాతుడు, కుట్టు పని చేసుకుని బతికేవాడు. చెడు వ్యసనాలకు బానిసై కాలు రెండు పనిచేయక కుటుంబ నిర్లక్ష్యంతో స్థానికుల సహకారంతో స్వర్ణాంధ్రలో చేరాడు. రాజమండ్రి అప్సర థియేటర్ ప్రాంతానికి చెందిన షేక్ అబ్దుల్లా టీ బండి నడుపుతూ ఉండేవాడు. ఆరోగ్యం పాడవ్వడంతో కుటుంబ సభ్యులు అతనిని స్వర్ణాంధ్రలో చేర్చారు. తొర్రేడుకు చెందిన యశోదమ్మకు ఒక కుమారుడు ఒక కుమార్తె. భర్త మరణంతో ఒంటరిగా ఉంటూ కుటుంబ సభ్యుల నిరాదరణతో స్థానికుల సహకారంతో స్వర్ణాంధ్ర వద్ధాశ్రమంలో చేరింది జీవితాంతం కుటుంబభివృద్ధికి పాటుపడ్డానని వృద్ధాప్యంలో నన్ను ఇలా ఒంటరిన చేశారని ఆమె రోదిస్తోంది. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిరోజు అనేకమంది తమ బంధువులను తెలిసిన వారిని చేర్చాలని ప్రయత్నాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని నిర్వాహకులు రాంబాబు తెలిపారు. కుటుంబ సభ్యులే వచ్చి వృద్ధులను ఇక్కడ చేర్పించడం నిత్య కృత్యం అయిందని రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు వారికున్న పరిస్థితుల దష్ట్యా ఎవరినైనా చేర్చుకునేందుకు స్వర్ణాంధ్ర సిద్ధంగా ఉందని ఇప్పటికే 30 మందికి వద్ధాశ్రమంలో నివాసం భోజనం కల్పిస్తుండగా మరిన్ని ఎంక్వైరీలు రావడం ఆందోళనకు గురి చేస్తుందని రాంబాబు తెలిపారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉందని, వారిని నిరాదరణకు గురిచేయొద్దని ఆయన చెబుతున్నారు.

వృద్ధులతో స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు

లీజుతో సంబంధం లేదు : ఓఎన్‌జిసి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పిడి గ్రామంలోని పెండింగ్‌లో ఉన్న లీజు చెల్లింపుల వ్యవహారినికి ఓఎన్‌జిసికి ఎటువంటి సంబంధం లేదని ఓఎన్‌జిసి స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రైతులు చెబుతున్న వెల్ సైట్(యుపిఎఎ)ను పిఎఫ్‌హెచ్ ఆయిల్ అండ్ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ నిర్వహిస్తుందని పేర్కొంది. ఇది ఓఎన్‌జిసిది కాదని తెలిపింది. గవర్నమెంట్ అఫ్ ఇండియా డిస్కవర్ స్మాల్ ఫీల్డ్స్(డిఎస్‌ఎఫ్) పథకం కింద ఈ వెల్‌సైట్ పిఎఫ్ హెచ్ ఆయిల్ అండ్ గ్యాస్ అనే సంస్థకు కేటాయించారన్నారు. ఇది ప్రైవేట్ ఆపరేటర్లను నిర్దిష్ట చమురు క్షేత్రాలను నిర్వహించడానికి అనుమతిస్తుందని తెలిపింది. లీజు ఒప్పందం ఇప్పటికే పిఎఫ్‌హెచ్ ఆయిల్ గ్యాస్ లిమిటెడ్‌కు బదిలీ చేశారన్నారు. అందువల్ల రైతుల లీజు చెల్లింపులకు పూర్తి బాధ్యత ఆ సంస్థకే ఉందన్నారు. 2020 ఫిబ్రవరిలో బ్లో-అవుట్ సమయంలో గ్రామస్తులు క్లెయిమ్ చేసినట్లుగా పెండింగ్‌లో ఉన్న చెల్లింపుల బాధ్యత కూడా పిఎఫ్‌హెచ్ ఆయిల్ అండ్ గ్యాస్ ప్రయివేటు సంస్థదేనని ఓఎన్‌జిసి స్పష్టం చేసింది.

'జనయోధుడు జక్కంపూడి'

ప్రజాశక్తి - కడియం

నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ జన యోధుడిగా నిలిచిన నేత జక్కంపూడి రామ్మోహనరావు అని పల్ల వెంకన్న నర్సరీ రైతు పల్ల సుబ్రహ్మణ్యం అన్నారు. జక్కంపూడి వర్ధంతిని బుధవారం నిర్వహించారు. జేగురుపాడులో సర్పంచ్ స్టాలిన్, పల్లవెంకన్న నర్సరీ రైతులు పల్ల సత్తిబాబు, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కడియపులంక జాతీయ రహదారి పక్కన, అలాగే దోసాలమ్మ కాలనీలో గల జక్కంపూడి నిలువెత్తు విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కంపూడి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నర్సరీ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీల ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులకు శిక్షణా తరగతులు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వివివిఎస్.రామారావు అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వీధిలైట్లు, పారిశుధ్యం, వంటి ప్రజాహిత కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత అధ్యాపకులు కోటా రామప్రసాద్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగంతో సహకరించి, ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కాలుష్యాల నుంచి రక్షించుకోవాలని ఉద్బోధించారు. పర్యావరణ పరిరక్షణకు విస్తృతంగా మొక్కలు పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి రామకృష్ణ, బూరుగుపల్లి శ్రీనివాస్, పంచాయతీ సభ్యులు, ఇఒపిఆర్‌డి ఆంజనేయ శర్మ, పాలంగి పంచాయతీ కార్యదర్శి ఎమ్‌డి హసన్ జానీ పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకు పరిశీలన

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీరందించే ట్యాంకును, మోటార్లను ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎం.సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. ఇటీవల ఈ పథకంలో తలెత్తిన ప్రధాన సమస్యలను ఎఇ నూర్జహాన్ ఎస్ఇ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ జాక్ వెల్‌లో సాంకేతికపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని గ్రామాల్లో సరఫరా స్థాయి పెంచాలని ఎస్ఇ దష్టికి స్థానిక అధికారులు తీసుకెళ్లారు. ఆయన వంఎట ఇఇ బివి.గిరి, డిఇఇ ఎన్.అప్పారావు ఇతర సిబ్బంది ఉన్నారు.

మాజీ సర్పంచ్ అన్నవరం మృతి తీరని లోటు

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని అన్నదేవరపేట మాజీ సర్పంచ్ పోసిన సత్యనారాయణ(అన్నవరం) మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటు అని వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు అన్నారు. బుధవారం అన్నదేవరపేటలోని సర్పంచ్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట వైసిపి జిల్లా నాయకులు పోసిన శ్రీకృష్ణదేవరాయలు, వైసిపి మండల అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, నాయకులు తోట రామకృష్ణ, కొమ్మిరెడ్డి పరశురామారావు, పిట్టా శ్రీను, వల్లభశెట్టి శ్రీను, తిగిరిపల్లి వెంకట్రావు తదితరులు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

రూ.2.47 లక్షల మద్యం సీజ్

ప్రజాశక్తి - కోటనందూరు

తుని రూరల్ మండలం ఎస్.అన్నవరం పంచాయతీ గణపతి నగర్‌లో రూ.2.47 లక్షల విలువ చేసే తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, వరంగల్ ప్రాంతాల నుంచి ఆంధ్ర రాష్ట్రంలోకి మద్యాన్ని తరలించారని వచ్చిన సమాచారంతో మంగళవారం రాత్రి గణపతి నగర్‌లో ఉన్న సుర్ల గోవిందరాజు భవనంపై దాడి చేశారు. తనిఖీలు చేయగా 5,700 మద్యం బాటిలు స్వాధీనం చేసుకున్నామని రూరల్ సిఐ జి.చెన్నకేశవరావు తెలిపారు. తుని రూరల్ కె.వి.మల్లవరం గ్రామానికి చెందిన సుర్ల గోవిందరాజు, పసకలగుల వీరబాబులను, నాకోలు అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసామని అన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - పి.గన్నవరం

లంకల గన్నవరం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం సీజ్ చేసినట్టు ఎస్ఐ శివకృష్ణ తెలిపారు. ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేశామన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

భూపాలపట్నంలో రేవ్‌పార్టీ ?

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలోని భూపాలపట్నంలో రేవ్ పార్టీ జరిగినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు..భూపాలపట్నం నుంచి జి.యర్రంపాలెం వెళ్లే రహదారిలో పొలాల మధ్య ఒక విలాసవంతమైన అతిథి గృహం ఉంది. తాడేపల్లిగూడెనికి చెందిన ఒక వ్యక్తి దివాన్‌చెరువు గ్రామంలో నివాసం ఉంటున్నాడు. అతని పుట్టిన రోజు సందర్భంగా తాడేపల్లిగూడెం నుంచి వచ్చిన అతని మిత్రులు కొందరు ఈ అతిథిగృహంలో పార్టీ చేసుకున్నారు. కొందరు యువతులు కూడా ఉన్నట్టు సమాచారం. పోలీసులు దాడి చేయడంతో చాలా మంది పారిపోగా ముగ్గురు యువకులు పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. అతిథిగృహం వద్ద ఉన్న కారులో కొకైన్ ప్యాకెట్లు, గంజాయి ప్యాకెట్లు దొరికినట్లు సమాచారం. అయితే పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించడం లేదు. దాడి జరిగిందని, దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

వికలాంగులతో ఎంఎల్ఎ యనమల దివ్య, తదితరులు

ఉపకరణాల అందజేత

ప్రజాశక్తి - కోటనందూరు

కేంద్ర సామాజిక సాధికారిత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అలిమ్కో సంస్థ సహకారంతో బుధవారం తుని నియోజకవర్గంలో వికలాంగులకు కృత్రిమ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ యనమల దివ్య పాల్గొని మాట్లాడారు. సామాజిక, సాంస్కృతిక విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 343 దివ్యాంగులకు రూ.55.86 లక్షల విలువ చేసే బ్యాటరీ ట్రై సైకిళ్లు, సాధారణ ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, కత్రిమ కాళ్ళు ఉపకరణాలను అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ రాజా అశోక్‌బాబు, నాయకులు రవిశంకర్, యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరితో చర్చించిన తర్వాతే ఎంఎల్‌సి అభ్యర్థి ఎంపిక

ప్రజాశక్తి - కాకినాడ

కూటమి పార్టీల నేతలతో చర్చించిన తరువాతే పట్టభద్రుల నియోజక వర్గ ఎంఎల్‌సి అభ్యర్థిని ఎంపిక చేస్తామని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామ కృష్ణుడు అన్నారు. బుధవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి గోదావరి జిల్లాలకు చెందిన పలువురు ఎంఎల్‌ఎలు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎంఎల్‌సి ఎన్నికపై చర్చించామని, దీనికి ప్రతి నియోజకవర్గ ఎంఎల్‌ఎ బాధ్యత వహించి పట్టభద్రుల జాబితాను సిద్ధం చేయాలని సూచించామన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని, దాన్ని గాడిలో పెట్టేందుకు అనేక రకాల అవస్థలు పడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు రావాల్సిఉందన్నారు. ప్రజలు అర్థం చేసుకుని అంత వరకు ఓపిక పట్టాలని సూచించారు. గడిచిన ఐదేళ్ల టిడిపి హయాంలో 10.2శాతం ఆర్థిక అభివృద్ధి ఉండగా అది కాస్త ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ కాలంలో మైనస్ నాలుగు శాతానికి పడిపోయిందని అన్నారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ అరాచక వైసిపి ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి సాధించ లేదని, తమ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎంఎల్‌ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, నాయకులు చిక్కాల రామచంద్రరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గింజ నాణ్యతకు పొటాష్ అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు రూరల్

గింజ నాణ్యత కోసం పొటాష్ ఎరువును వినియోగించడం మంచిదని ఎఫ్‌టిసి డిడిఎ బివిఎస్‌సి.హరి అన్నారు. బుధవారం పెద్దాపురం మండలంలోని దివిలి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్‌వివి.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పండించే రైతులు ఎరువులపై అవగాహన పెంచుకుని పంట దిగుబడితోపాటు పంట నాణ్యతను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. తాళ్లరేవులోని రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు సందేహాలను మండల వ్యవసాయ శాఖ అధికారిణి ప్రశాంతి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు గంజా సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి - రౌతులపూడి

స్థానిక రౌతులపూడి సిహెచ్‌సిలో బుధవారం గర్భిణులకు వైద్యాధికారి జానకిదేవి, వైద్యులు పావని, సునీత ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రౌతులపూడి గ్రామానికి చెందిన పైల నానాజీ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల సాయంతో గర్భిణులకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు.

లయన్స్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ప్రత్తిపాడు సిహెచ్‌సి ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ సౌమ్య అన్నారు. ప్రతి నెల 9వ తేదీన దూర ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పౌష్టికాహారాన్ని డాక్టర్ సౌమ్య అందజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. లయన్ క్లబ్ సభ్యులు ఇంజనీర్ మోహన్, కార్యదర్శి రెడ్డి నాయుడు, అమరేంద్ర, వెంకటరత్నం పాల్గొన్నారు.

15న కరప మండల సమావేశం

ప్రజాశక్తి - కరప

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 15న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎం.అనుపమ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపిపి అధ్యక్షతన జరిగే ఈ సమావేశం 15వ తేదీ ఉదయం 10:30కు ప్రారంభం అవుతుందని, కావున ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, కార్యదర్శులు, ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అనుమతి లేకుంటే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - పెద్దాపురం

దీపావళి పండుగ సందర్భంగా అనుమతులు లేకుండా బాణాసంచా తయారు చేసినా, నిల్వ ఉంచినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ మౌనిక హెచ్చరించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామాన్లు విక్రయాలు జరపకూడదన్నారు. తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 74/2023 in O.S. No. 455/2015

Between:
అనంతవరపు గాంధీ -డిక్రీ హోల్డర్
AND
1) నీతిపూడి దేవి, W/o. (లేటు) శాంతి విల్సన్, వయస్సు 53 సం॥లు, హిందువు, డో.నెం. 46-16-7, నివేదిత విహార్ కిషోర్ దగ్గర, దానవాయిపేట, రాజమండ్రి
2) నీతిపూడి కిరణ్ అనే దుర్గ S/o. (లేటు) శాంతి విల్సన్, వయస్సు 29, -do-, -do-
3) నీతిపూడి కృప D/o. (లేటు) శాంతి విల్సన్, వయస్సు 29, -do-, -do-
...1, 2, 3 జడ్జిమెంట్ డెటార్స్/ డిఫెండెంట్స్

పై నెంబరు E.P. గ్రంధంలో డిక్రీ హోల్డర్ (IA 1188/2015 in O.S. 455/2015) లో నీతిపూడి శాంతి విల్సన్ గారి డెత్ బెనిఫిట్స్ Attach చేసియున్నారు. సదరు Attach అయిన అమౌంట్ని కోర్టుకు పంపమని పై E.P. గ్రంధము దాఖలు చేయడమైనది. సదరు పై E.P. గ్రంధంలో 3వ జడ్జిమెంట్ డెటార్ నీతిపూడి కృప అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 24-10-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P. లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎం.సూర్యమోహనరావు
అడ్వకేట్, రాజమండ్రి
రాజమండ్రి
08-10-24 సెల్:9494008816

పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థాయిలో చేపట్టిన పనులను వంద శాతం పనులు పూర్తి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర యాక్షన్ ప్లాన్ అనుగుణంగా పనులు చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఈ ఏడాదిలో చేసే అభివృద్ధి పనుల వివరాలు, ఆయా గ్రామాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ వివివిఎస్.లక్ష్మణ రావు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, సిపిఒ పి.త్రినాథ్, డిపిఒ వి.రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మద్యం షాపుల కోసం 145 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 19 మద్యం షాపులకు సంబంధించి బుధవారం సాయంత్రానికి 145 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ సిఐ దుర్గా అర్జున్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 6 షాపులకు 46 దరఖాస్తులు, మండల పరిధిలోని 5 షాపులకు 14, గండేపల్లి మండలంలో 3 షాపులకు 25, జగ్గంపేట మండలంలో 5 షాపులకు 60 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తుల స్వీకరణకు సమయం పొడిగించినందున 11వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. 12,13 తేదీలలో దరఖాస్తులు పరిశీలిస్తారన్నారు. 14న కలెక్టరేట్‌లో లాటరీ పద్ధతిలో షాపుల కేటాయింపు జరుగుతుందన్నారు.

మద్యాన్ని ఆదాయ వనరుగా చూడటం తగదు

ప్రజాశక్తి - పిఠాపురం

మద్యాన్ని నిషేధించాలని కోరుతున్నా కూటమి ప్రభుత్వం లెక్క చేయకుండా మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తుందని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ అన్నారు. బుధవారం మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో షాపులకు టెండర్లు పిలిచిందన్నారు. మద్య నిషేధం కోసం వివిధ రూపాల్లో ఆందోళన పోరాటం చేస్తున్నామని, కానీ ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తూ షాపులను పెంచేలా టెండర్లు ప్రకటన చేసిందన్నారు. కొత్తగా ఏర్పాటయ్యే మద్యం షాపులకు ముఖ్యకూడలిలో అనుమతులు ఇవ్వవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోనేటి రాజు, కరణం విశ్వనాథం, బండ విజయబాబు, మద్యపాన వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

దొడ్ల డెయిరీ సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్రామీణ ప్రాంత పాడి రైతులు దొడ్ల డయిరీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు జిల్లా డయిరీ ప్రొక్యూర్మెంట్ హెడ్ కె.యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిరుపతి గ్రామంలో సామర్లకోట బిఎంసి ఆధ్వర్యంలో దొడ్ల డయిరీ నిర్వహించిన ఉచిత పశు మెగా వైద్య శిబిరం సర్పంచ్ మెయిళ్ళ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్ల డయిరీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పశువులకు, పాడి రైతులకు అనేక సేవలు అందిస్తున్నామన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. No. 33/2024

Between:
Batta Shanmukha Srinivas, S/o. Satyanarayana, Hindu, aged 47 years, Danavaipeta, beside Haritha Hospital, Rajahmundry, RJCJC.
...Petitioner
AND
1) Samantha Manju Prasad, Father's name: not known, aged 50 years, Civil contractor, main road, Alamuru,
2) Tadi Nagaraju Father's name : not known, Hindu, aged 65 years, retired Paper Mill Employee, Lalitha Nagar, near Vinayaka Temple, Rajahmundry
3) Vattikuti Anantha Lakshmi C/o.Bhaskara Rao, Hindu, aged 50 years, Office Attender, Main Road, Raghudevapuram, Seethanagaram mandal,
4) Chintapalli Koteswara Rao, Father's name: not known, Hindu, aged 44 years, LIC Agent, Main Road, Alamuru
5) Chittala Nageswara Rao, Father's name : not known, Hindu, aged 63 years, Retired AP Paper Mills Employee, Sri ram nagar, Rajahmundry
6) Kolluri V Prakasam, Father's name : not known, Hindu, aged 70 years, Ramraj Shopping Mall, Main Road, Tuni
7) Ch.S.R.Prasad Sastry, Father's name : not known, Hindu, aged 58 years, Agri gold business, Aryapuram, near state bank, Rajahmundry
8) U.V.Kumar, Father's name: not known, Hindu, aged 45 years, Share market business, near Venkateswara market, behind Reliance Petrol Bunk, Rajahmundry
9) Bokka Srinivas, Father's name : not known, Hindu, aged 42years, Electrician, Mallikarjuna Nagar, Rajahmundry
10) Vakkalagadda Trimurthulu, Father's name : not known, Hindu, aged 60 years, Tejo Dharani Real Estates, Aryapuram, near Fire Station, Rajahmundry
